జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం, ఫిబ్రవరి 28 2024 పేజీలు 08







# సెక్టర్ ఆఫీసర్స్ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టర్ ఆఫీసర్స్ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం కలెక్టర్ ఆడిటోరియంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సెక్టార్ ఆఫీసర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో కిందిస్థాయి సిబ్బందితో కలిసి చక్కగా పని చేయాలని పేర్కొన్నారు. సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అధికారుల దృష్టికి, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సొంత నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు. ఎలాంటి తప్పులు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల నియమావళి ప్రకారం పనిచేయాలని, ఎవరు కూడా నిర్లక్ష్యంగా ఉండ వద్దని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని, వృద్ధుల కోసం పోలింగ్ కేంద్రానికి ఒక వీల్ చైర్ ను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరు సహ కరించారని, అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పని చేయాలని సూచించారు. పోలింగ్ సామగ్రిని చెక్ చేసుకుని తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సెక్టార్ ఆఫీసర్స్ కు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ శిక్షణలో కరీంన గర్, మానకొండూరు, హుజురాబాద్, చొప్పదండి నియో జకవర్గాలకు చెందిన సెక్టార్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఎన్నికల విధుల నిర్వాహణపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, ఎన్నికల మెటీరియల్ నోడల్ ఆఫీసర్ మాధవి, డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ కనకయ్య, ఎంఈఓ మధుసూదనా చారి, ట్రైనర్లు తిరుపతిరెడ్డి, రజనీష్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పర శురాములు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



### భూ కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై

# కేసు నమోదు

**భూ కబ్జాలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు ధైర్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్: ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భూ సమస్యల్లో జోక్యం చేసుకొని భూ కబ్జాలకు పాల్పడుతూ, నకిలీ భూ పత్రాలు సృష్టించి ప్రజలను మోసం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న తంగ ళ్ళపల్లి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై తంగళ్ళ పల్లి పోలీస్ లు కేసు నమోదు చేయడం జరిగిందని,భూ కబ్జాలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు దైర్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తంగళ్ళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ శివారులో గత 45 సంవత్సరాల క్రితం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుర్రం అంజయ్య కొనుగోలు మిగతా 2లో..

### ఎవరికీ పట్టని కల్లుగీత

# కార్మికుల ఆవేదన

**తరాలు మారిన తలరాతలు మారని గీతన్నలు**

**దెబ్బల కొలిమిలా గీతన్నల దేహాలు**



మంథని, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) కొన్ని వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి.గౌడ జాతి గీత వృత్తినే నమ్ముకుని ఇప్పటికీ కొన్ని వేల కుటుంబాలు జీవనం సాగి స్తున్నాయి. పల్లెల్లో ఈ వృత్తిని నమ్ముకున్న వారు ఎక్కువగా ఉన్నారు. ఈ వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగించే మిగతా 2లో..

# ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు

**పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతారు**

**బిజెపి జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి) :ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఖ్యాతిని నలు దిశల ఇనుబడింప జేసేలా సత్తా చాటుతారని బిజెపి జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. మంగళవారం పట్టణం లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిగతా 2లో..



# పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ డిపాజిట్ గల్లంతే

**కాంగ్రెస్ నేత, కుల సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం**

**బండి చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఫైర్**

కరీంనగర్, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీం నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బండి సంజయ్ కి డిపాజిట్ మిగతా 2లో..

## ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు

మొదటిపేజీ తరువాయి
విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారువిజయ సంకల్ప యాత్ర లో ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందన్నారు.ప్రధాని మోడీ ఏళ్ల నుండి పరిష్కారం కానీ సమస్యలకు పరిస్కారం చూపారని, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ వంటివి చేసి చూపరన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ యస్  పార్టీ లు ఒక్కటే అని కల్లబొల్లి మాటలతో దుష్ప్రచారం చేస్తున్నాయాన్నారు. బిఆరెయస్ కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం తో పని చేస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తేనే హామీలు నెరవేరుతాయని ప్రజాలను నమ్మబలుకుతూ 6 గ్యారంటీ లతో అబద్దాలు ఆడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారం లో కి వచ్చేది లేదు ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందని ఆమె పేర్కొన్నారు.కాళేశ్వరం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు సిబిఐ విచారణ అంటూ మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అధికారం లో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ఆమె ప్రశ్నించారు.. ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా అధ్యక్షుడు మూరపల్లి సత్యనారాయణ రావు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,నాయకుడు రావుల రామ్నాథ్, కొక్కు గంగాధర్, సుంకిట విజయ్, గోపనవేలి రమేష్ యాదవ్, నరేష్,  మండల అధ్యక్షులు పంచర్ విజయ్, శ్రీనివాస్, లింగారెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వానికి శాకీర్ కృతజ్ఞతలు

**12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి షాకీర్ ఆధ్వర్యంలో డప్పులతో భారీగా ఊరేగింపు**



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి) :గృహలక్ష్మి మహాలక్ష్మి పథకాలకు శ్రీకారం చుట్టి ప్రవేశపెట్టిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టణ 12వ వార్డుకు  చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి షాకీర్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపి డప్పు చప్పులతో 12వ వార్డులో భారీగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ వార్డు ప్రజలతో తన ఆనందాన్ని పంచుకున్నాడు కాంగ్రెస్ పార్టీ లక్ష్యం మునుముందు ప్రజలే చూస్తారని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు.మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో  అభయహస్తం ఆరు గ్యారెంటీలలో భాగంగా నేడురాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి  నేడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటిలలో నేడు 4వ గ్యారంటీ అయిన గృహలక్ష్మి,మహాలక్ష్మి పథకాలను రాష్ట్ర సచివాలయం వేదికగా అమలుకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా మెట్ పల్లి పట్టణంలోని డప్పులతో ఊరేగింపు చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా  నృత్యాలు చేస్తూ సంబురాలు నిర్వహించి అరుగ్యారంటిల గురించి మహిళలకు వివరించారు.  తమ వార్డు ప్రజల తరపున శ్రీమతి సోనియా గాంధి, రాహుల్ గాంధీ,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీదర్ బాబు,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ శాకీర్, కోరుట్ల నియోజకవర్గ నాయకులు మురళి, కృష్ణ, విజయ, నరసయ్య, షబ్బీర్, రాజేష్ ,పోచయ్య, కృష్ణ, మోహన్ ,రాధ ,లక్ష్మి ,బాలయ్య, శీను , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికీ పట్టని కల్లుగీత కార్మికుల ఆవేదన

మొదటిపేజీ తరువాయి..
గీత కార్మికుల కుటుంబాలు పూర్వం చాలా వైభవంగా ఉన్నతంగా ఉండేవి. నాటి గౌడ కుల వృత్తి వ్యవస్థలో గీత కార్మికులు మూల స్తంభాలుగా ఉండేవారు. గీత కార్మికులకు గౌడ కులవృత్తికి విడదీయరాని సంబంధం వల్లనే "గౌడ్ అంటే కల్లు కల్లు అంటే గౌడ్" అనే నానుడి వాడుకలో ఉంది. వృత్తికి గౌరవ మర్యాదలు మెండుగా ఉండేవి. నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారి ఆరిపోతున్న ఇంటి దీపాన్ని కాపాడలేకపోవడమే కాక గీతన్నల బతుకులకు భరోసా కరువై వృత్తికి రక్షణ లేకుండా పోయింది. వీరి పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేకుండా పోయింది.బ్రాందీ రాజ్యమేలుతున్న వర్తమాన దినాలలో గీత బతుకులలో మార్పు లేకుండా వెళ్ళిపోయింది.పాలకుల చిన్న చూపుకు ఎక్కి ఎక్కి ఏడ్చిన కష్టజీవులు కల్లుకుండ ఏం పాపం చేసిందని గీత కార్మికులు ఆవేదన పడుతున్నారు. నేటి గీతా కార్మికుల స్థితిగతులు చిధ్రమై అస్తవ్యస్తంగా ఉన్నాయి. గౌడ కులవృత్తి అధమ పాతాళంలోకి పడిపోయింది. నిత్యం గౌడన్నల మరణ వార్తలు రాయని పేపర్లు లేవు. ఆ దయనీయమైన బతుకుల ప్రమాదపు వార్తలు తెలుపని, చూపని చానళ్లు లేవు. ఇవి చూస్తూ ఏమీ చేయలేనీ నిస్సహాయ స్థితిలో గౌడ జాతి ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ వృత్తిని 19 ఏళ్ల వయస్సు నుంచి దాదాపు 75 సంవత్సరాల వయసు కలవారు సైతం ఈ వృత్తిని చేస్తున్నారు. బతుకు జీవన పోరాటంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన పిట్టల్లా రాలిపోతున్నారు. తాటి చెట్టు ఎక్కే క్రమంలో మోకుజారినా, కాలుజారినా, చెట్టు విరిగినా, పురుగు ముట్టినా మరుక్షణం ప్రాణం గాలిలో కలుస్తుంది. ప్రాణానికి విలువలేదు. బతుకు మీద నమ్మకం లేదు. ఇంత ప్రమాదకరమైన వృత్తిని వదులుకోలేక, కుటుంబాలను పోషించలేక జీవచ్ఛవముల బతుకుతున్నారు. గీత శరీరం ఓ దెబ్బల కొలిమై వారి చేతులు నెర్రలు వారి పగుళ్ళతో ఉంటాయి.గౌడ కుల వృత్తి చేసేవారి కుటుంబాలలో బాధలు వర్ణనాతీతం.గీత వృత్తిలో ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి బతుకులు ఆగమైన వారు కొందరైతే, వికలాంగులుగా మారిన వారు మరి కొందరు. అవిటివాళ్ళుగా మారి అనాధలైన వారు మరెందరో ఉన్నారు. బతుకు భరోసా అయిన భర్తలను కోల్పోయిన వితంతువులు మరికొందరు. ఇలా ఎన్నో ఇబ్బందుల నడుమ గీత కార్మికులు సతమతమవుతున్నారు. అనాదిగా వస్తున్న గీత వృత్తిని సవ్యంగా చేసుకునే విధంగా చూసి కొత్త ప్రభుత్వం వృత్తి రక్షణ కల్పించాలి. ప్రతి గౌడ సొసైటీకి 10 ఎకరాల భూమిని కేటాయించి తాటి ఈత వనాల పెంపకానికి నీటి వసతి కల్పించాలి. హైబ్రిడ్ తాటి ఈత చెట్లు ఉచితంగా పంపిణీ చేయాలి. గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి. ప్రతి గీత కార్మికునికి వృత్తిపరంగా 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలి. గీత కార్మికులకు టూవీలర్ వెహికల్స్ ఇచ్చి ఆదుకోవాలి. వాటికి గౌడ కులస్తులను భాగస్వాములను చేయాలి గౌడ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి గౌడ యువతకు చేయూతనివ్వాలి. ప్రభుత్వాలు మారాయి నాయకులు మారినారు కానీ తరాలు మారిన గీతం నెల తలరాతలు మారలే ఇప్పటికైనా కొలువుతీరిన కొత్త ప్రభుత్వం గౌడ్ అన్నల పట్ల చిత్తశుద్ధితో వారి మొరలను ఆలకించి ఈత కార్మికుల బతుకులు బాగుకై సంక్షేమానికై సమగ్రమైన కార్యాచరణ చేస్తారని కోరుకుందాం. గౌడ అస్తిత్వ మూలాలను ప్రభుత్వం కాపాడాలని గీతా కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతున్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ డిపాజిట్ గల్లంతే

మొదటిపేజీ తరువాయి..
గల్లంతవటం ఖాయమని, కాంగ్రెస్ నాయకుడు గజ్జల కాంతం జోష్యం చెప్పారు. మంగళవారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పొన్నం తల్లిని రాజకీయాల్లోకి లాగటం బండి సంజయ్ తన ఓటమిని ముందుగానే అంగీకరించినట్లుగా స్పష్టమవుతుందని ఎద్దేవా చేశారు. విద్యార్థి సంఘం నాయకునిగా, యువజన కాంగ్రెస్ ప్రతినిధిగా, పార్లమెంటు సభ్యునిగా, స్వరాష్ట్రం కోసం అలుపెరగకుండా సొంత పార్టీ పైనే దిక్కర స్వరం వినిపించిన నాయకునిగా పొన్నం ప్రభాకర్కు చరిత్ర ఉందని, మరి బండి సంజయ్ కి ఎలాంటి చరిత్ర ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం రాముని పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఓట్ల కోసం దొంగ మొక్కులు మొక్కడమే సంజయ్ చరిత్ర అని అన్నారు. ఇక్కడ టిఆర్ఎస్, అక్కడ బిజెపి పార్టీలు కలిసి ఇటు రాష్ట్రాన్ని అటు దేశాన్ని సర్వనాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఈ రెండు పార్టీల నాయకులు లక్షల కోట్లు అక్రమంగా సంపాదించి, ప్రజల నెత్తి మీద అప్పుల కుంపటిని పెట్టారని మండిపడ్డారు. పైకి విమర్శలు, లోన ఆలింగనాలు అన్నట్లుగా రెండు పార్టీల వ్యవహారం కొనసాగుతోందని విమర్శించారు. ఇందుకు నిదర్శనమే లిక్కర్ స్కామ్ లో వేలకోట్ల అవినీతికి పాల్పడ్డ కెసిఆర్ కూతురు అరెస్టు చేయడం లేదన్నారు. తెలంగాణలో పదేళ్ల పరిపాలనలో 3 లక్షల కోట్లకు లెక్కలు చూపని కేసీఆర్ మీద తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలపై కేంద్రానికి చిన్న చూపే ఉందని, విభజన హామీలు ఇప్పటికీ అమలు చేయకపోవడమే ఎందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రాలకు, నియోజక వర్గాలకు వచ్చే నిధులను తాను తెచ్చినట్లుగా చెప్పుకునే బండి సంజయ్, వ్యక్తిగతంగా నియోజకవర్గ అభివృద్ధికి ఎంత తెచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం మాటలే తప్ప ఐదేళ్ల కాలంలో నయా పైసా కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తేలేదని దుమ్మెత్తారు. మొదటిసారి అధికారంలోకి వచ్చే ముందు బీసీ జనాభా గణిస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా జన గణన చేయని ప్రభుత్వం పై ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ఏటా నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బిజెపి నాయకులు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలోని 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని, దేశంలో పునర్వైభవం సాధించబోతోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మీసాల సాయిలు, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి..
చేసిన భూమిలో వ్యవసాయం చేసుకుంటుండగా తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన కోడి అంతయ్య అనే వ్యక్తి అట్టి భూమిని అక్రమించాలనే ఉద్దేశంతో గుర్రం అంజయ్యను మరి కుటుంబ సభ్యులను బెదిరించి కొంత భూమిని కబ్జా చేసినందుకు అతని పైన కేసు నమోదు చేయడం జరిగిందని, అలాగే తంగళ్ళపల్లి శివారులోని శోభ అనే మహిళ యొక్క భూమిని కబ్జా చేయాలనే ఉద్దేశంతో వారి భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కోడి అంతయ్య పైన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

**భూమి పత్రాలు లేకున్నా నకిలీ భూ పత్రాలు సృష్టించి మోసం చేసి డబ్బులు తీసుకున్న వట్టిమల్ల శ్రీనివాస్ పై కేసు నమోదు.***

భూమి లేకున్నా ఉన్నట్టు నమ్మించి నమ్మకం చేసిన వ్యక్తి పైన కేసు నమోదు తంగళ్ళపల్లి మండలంలోని అంకుసపూర్ దారిలో గల సర్వేనెంబర్ 160 లో ఉన్నటువంటి రెండు గంటల  భూమి తన పేరును లేకపోయినా ఉన్నదని నమ్మించి  చిలుక.శ్రీనివాస్ అనే వ్యక్తి తో ఒప్పందం చేసుకొని అతని వద్ద నుండి 8 లక్షల 40 వేల రూపాయలు తీసుకున్న వట్టి మల్ల శ్రీనివాస్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో భూ కబ్జాలు చేస్తూ, నకిలీ భూ పత్రాలు సృష్టించి బెదిరింపులకు పాల్పడే వారి సమాచారం వారి నేర ప్రవృత్తి ప్రజలు ధైర్యంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.

# మహిళల భద్రత, రక్షణకి షీ టీమ్స్ తో మరింత భరోసా

జగిత్యాల క్రైమ్, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం లక్ష్మీపూర్ లోని జ్యోతిబాపూలే స్కూల్, కాలేజ్ లో షీటీం, ఏహెచ్టీయూ టీమ్, ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీటీమ్ ను ఏర్పాటు చేసినట్లు, షీటీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. షీటీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, లేదా 8712670783 వాట్సప్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీటీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని



చెప్పారు. జిల్లా పరిధిలో పాఠశాలలు/కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీటీం ఫోన్ నెంబర్ 8712670783 కి కాల్ చేసిన



కాని, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీటీమ్స్ సహాయం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సెలు వలీబేగ్, శంకరయ్య, ఉమెన్ కానిస్టేబుల్లు సౌజన్య, పూజిత, మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## బండిపై భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు

కథలాపూర్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి): మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు భగ్గుమన్నారు. మంగళవారం అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాహిత యాత్రలో భాగంగా బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ఎంపీగా గెలిచి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎక్కడ అభివృద్ధి చేశావని ప్రశ్నించారు. మత రాజకీయ చిచ్చులు పెడుతూ ఓట్లు దండుకునే ప్రయత్నం మానుకోవలన్నారు. సంజయ్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మండలాధ్యక్షుడు కాయతీ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పీసీసీ సభ్యులు తోట్ల అంజయ్య, వెలిచాల సత్యనారాయణ, అల్లూరి దేవరెడ్డి, అల్లకొండ లింగగౌడ్, వెగ్యరపు శ్రీహరి, కల్లెడ గంగాధర్, ఊరుమాండ్ల కృష్ణమచారి, జవ్వాజి రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు కాశవత్రి వంశీ, ఆకుల సంతోష్, రాధాకృష్ణ, లావుడ్యా రాజేష్, న్యావనంది శేఖర్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కు పితృ వియోగం

**సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు**
**తండ్రి నేత్రాలు దానం చేసిన చందర్**



గోదావరిఖని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) : రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తండ్రి కొరుకంటి మల్లయ్య(82) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. గోదావరిఖని చంద్రశేఖర్ నగర్ లోని ఆయన నివాసంలో మల్లయ్య పార్థీవ దేహాన్ని ఉంచారు. గతంలో మల్లయ్య సింగరేణిలో పని చేసి రిటైర్డ్ అయ్యారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా చందర్, మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి, తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ ద్వారా మల్లయ్య నేత్రాలను హైదరాబాద్ ఐ బ్యాంక్ కు తరలించారు. పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరుకంటి చందర్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, కార్యదర్శి బంక కళావతి, ప్రతినిధులు బంక రామస్వామి, రాజేందర్, సారయ్య, భిక్షపతి, బెనిగోపాల్ త్రివేది, అన్నపూర్ణ త్రివేది, చంద్రమౌళి, ముకుందరెడ్డి, దయానంద్ గాంధీ, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు, పట్టణ కార్యదర్శి బొళ్ళ చంద్రశేఖర్ పాల్గొన్నారు. కాగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ మల్లయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. చందర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# నేర చేదన లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

**నేరస్థులకు శిక్ష పడే విధంగా**
**చేసి కన్వెన్షన్ రేట్ పెంచాలి**
**నేర నిరూపనకు సాక్షాదారాలను పకడ్బందీగా**
**సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా చేయాలి,**
**ప్రతి కేసుపై పై అదికారుల పర్యవేక్షణ ఉండాలి**





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఫిబ్రవరి 27: సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి చట్టపరంగా సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలని అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజీ) సూచించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధి లోనీ డీసీపీ లు, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో యు ఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీయూఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పిఓసిఎస్ఓ కేసుల పరిష్కారం, ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల, ఎన్ హెచ్ ఆర్ సి, ఎస్ హెచ్ ఆర్ సి మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులోఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలి తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పై, ఫోరెన్సిక్ సైన్స్ పై, శాస్త్రీయ ఆధారాల పై మరియు కేసుపై సమగ్రమైన పూర్తి పట్టు సాధించి తద్వారా నేర పరిశోధనలు చేయాలి.ఇన్వెస్టిగేషన్ లో అలసత్వం ప్రదర్శించకూడదు. పరదర్శకంగా విచారణ చేసి నిందితులకు శిక్ష పడేలా చేయాలి. సమయానుకూలంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రొయాక్టీవ్ పోలీసింగ్ తో విధులు నిర్వహించాలన్నారు.ఎన్నికల సమయంలో నమోదైన కేసులు పూర్తి చేయాలన్నారు ఇతర జిల్లాల, రాష్ట్రాల సంబందించిన నిందితులను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వారిని పట్టుకొని ఎన్ బి డబ్ల్యు ఎస్ లను ఎగ్జిక్యూట్ చేయాలి అదేవిధంగా రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలి. పిడిఎస్ రైస్ ,ఐడి లిక్కర్ ,గంజాయి , ఇతర ఆర్గనైసేడ్ క్రైమ్ లపై, చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. పోలీస్ స్టేషన్ ల వారిగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ, అమ్మేవారు, తాగే వారి జాబితా, గుడుంబా తయారు చేసేవారు, అమ్మే వారి, గుడుంబా తయారికి వాడె బెల్లం అమ్మేవారి, రవాణా చేసే వారి జాబితా సిద్దం చేసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎప్పటికపుడు ఎస్ హెచ్ ఓస్ ఏం జరుగుతుంది అనే సమాచారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలి, ఏదైనా సమస్య వస్తే దాని పరిష్కారా మార్గం తెలిసి ఉండాలి సరైన సూచనలు ఇస్తూ వారికి చేయు విధులపై సరైన అవగాహన చేస్తూ, ఎం చేయాలో క్లుప్తంగా తెలిసేలా చూడాలి. ప్రతి ఒక్కరు తాము చేసే విధులపై పూర్తి అవగాహన కలిగి యుండాలి అని అధికారులకు సూచించారు.ఏదైనా సంఘటన జరిగినప్పుడు వేంటనే ఘటన స్థలంకి వెంటనే వెళ్ళాలి. పరిస్థితి లు అదుపులో ఉండేలాగా చూడాలి.సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా వారినీ, బాడిలీ ఆఫెండర్స్ ను, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు.సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా, పోల్టికల్ వైలెన్స్, దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, అసత్య ప్రచారాలు, వ్యక్తిగత మైన, మతపరమైన విద్వేషాలు కలిగించి, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే విధంగా సోషల్ మీడియా లో పోస్ట్ లు పెడితే చట్టపరమైన కఠిన పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.నేర విచారణ అధికారి కేసులలో శిక్షలు పడే విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ప్రతి దరఖాస్తులో పారదర్శకంగా ఎంక్వైరీ చేసి అట్టి రిపోర్టును సిసి టిఎన్ఎస్ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి వారం పోలీస్ స్టేషన్ లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ తో సమావేశం ఏర్పాటు చేయాలి. కోర్టులో ట్రయిల్ నడిచే సమయంలో పోలీస్ అధికారులు నిందితులకు శిక్ష పడేలా నేర సంఘటన లో జరిగిన నిజం చెప్పే లాగా సాక్షులను మోటివేట్ చేయాలని సూచించారు.ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీసింగ్లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జి లు ,పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారుమావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో సమాచార వ్యవస్థ ను పటిష్టం చేసుకోవాలి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతలపై ప్రత్యేక నిఘా, ప్రభావిత గ్రామలని సందర్శించడం,సరిహద్దు ప్రాంత అధికారులతో సమన్వయం చేస్తూ నిఘా ఉంచాలి. ఫెర్రీ పాయింట్స్ పై నిఘా ఉంచాలి, కూబింగ్ ఆపరేషన్స నిర్వహణ, ఆకస్మిక తనిఖీలు, నాఖ బందీలు, ఏరియా డామినేషన్, ఆర్ఓపి లు నిర్వహించాలి. మావోయిస్టు సానుభూతిపరులు మిలిటెంట్లకి కౌన్సిలింగ్ నిర్వహణ, వారి కదలికలపై నిఘా ఉంచాలి.ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్ ఐపీఎస్, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, పెద్ద పల్లి ఏసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ఎస్. వి. రాఘవేంద్రరావు, సిసిఎస్ ఏసిపి భోజ రాజు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు,ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు,సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ఖని సమ్మక్క జాతర విజయవంతం

**దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ ఓ కాంతా రెడ్డి**

గోదావరిఖని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) : గోదావరి నది సమీపంలో మూడు రోజుల పాటు జరిగిన సమ్మక్క,సారలమ్మ జాతర విజయవంతం అయిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ ఓ కాంటారెడ్డి, జాతర కమిటీ అధ్యక్షులు పిన్నింటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.జాతర ఆదాయం రూ.48,86,509 వచ్చిందని, సోమవారం గోదావరిఖని బి గెస్ట్ హౌస్ సమీపంలోని సారలమ్మ దేవాలయంలో హుండీలను లెక్కించామన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం రూ.48,86, 509లు, హుండీ ఆదాయం రూ. 29,44,489లు,టెండర్ల ద్వారా రూ. 13,84, 350లు, టికెట్ల ద్వారా రూ.5,57,670లు,వెండి 1 కిలో 800 గ్రాములు,బంగారం 12 గ్రాములు కలిపి మొత్తం రూ.48,86,509లు వచ్చినట్లు తెలిపారు. దీనిలో విదేశీ కరెన్సీ 23 అమెరికా డాలర్లు వచ్చినట్లు చెప్పారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటుచేసిన పోలీసు శాఖకు జాతర ఏర్పాట్లు చేసిన సింగరేణి యాజమాన్యం ఎన్ టి పి సి యజమాన్యం తోపాటు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రెండేళ్ల క్రితం జరిగిన సమ్మక్క జాతర ఆదాయం




రూ.47,85,369లు తో పోల్చితే రూ.1140లు అదనంగా వచ్చినట్లు చెప్పారు.విలేఖరుల ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు మోహన్ రెడ్డి, జక్కినేని కనకయ్య, ముక్క రాజయ్య ,నగేష్ ,సంతోష్, దేశబోయిన నారాయణ, బంగారి రాజయ్య పాల్గొన్నారు.



# బ్యాంక్ సిబ్బంది అధ్వర్యంలో 2కే రన్ నిర్వహణ

**లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , ఫిబ్రవరి– 27:ఆర్థిక అక్షరాస్యత వీక్ 2024లో భాగంగా మంగళవారం పెద్దపల్లిలో 2 కే రన్/వాక్– థాన్ అమర్ నగర్ నుండి అయ్యప్ప టెంపుల్ వరకు ర్యాలీ నిర్వహించటం జరిగిందని లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ తెలిపారు. అనంతరం పెద్దపల్లి లోని గర్ల్స్ హై స్కూల్ లో బ్యాంకర్లు పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## పోలీసు వాహనాలను తనిఖీ చేసిన సీపీ

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 27: రామగుండం పోలీస్ కమీషనరెట్ పరిధిలోని పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజీ) కమీషనరెట్ హెడ్ క్వార్టర్స్ లో పరిశీలించారు. వాహనల పనితీరు, నిర్వహణపై రామగుండం ఎంటిఓ కన్నం మధు, బెల్లంపల్లి ఎంటిఓ శ్రీనివాస్ లు నివేదిక సీపీ గారికి అందజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల జోన్ లలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు కు తెలియజేశారు వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, ఎం టిఓ లు, మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## మార్చి 4న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**జెడ్పీ సిఈఓ. కె.నరేందర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి –27: మార్చి 4న సోమవారం రోజున జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించ నున్నట్లు జెడ్పీ సి.ఈ.ఓ. – కె.నరేందర్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 4న మధ్యాహ్నం 2 గంటలకు రామగుండం ఎన్.టి.పి.సి. మిలీనియం హాల్ నందు నిర్వహించు జెడ్పీ సర్వసభ్య సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సి.ఈ.ఓ. ఆ ప్రకటనలో కోరారు.
9

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

మెట్ పల్లి ప్రతినిధి 27 ( ప్రజా జ్యోతి ) : ఇంటర్మీడియట్ పరీక్షలు 28 నుండి పరీక్షలు ప్రారంభోత్సవం ఉన్నందున ఇంటర్ పరీక్షలు జరిగే సెంటర్లలో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు జరిగే కేంద్రాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. సంబంధిత పరీక్ష సెంటర్ కాలేజీ యజమాన్యంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్ లతో పాటు పారిశుద్ధ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# సారు మంచినీళ్లకు గోస అయితుంది

**20 ఏళ్లుగా నివాసం ఉంటున్నాం,**
**నీళ్లు లేవు రోడ్లు లేవు**
**ఎన్నికల సమయంలోనే**
**నాయకులకు గుర్తుకు వస్తున్నాం**



కోనరావుపేట ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో 20 ఏళ్లుగా నివాసం ఉంటున్న గంగిరెద్దుల కాలనీ వాసుల మౌలిక వసతులపై అధికారులు పాలకుల చిన్న చూపుతో తమకు మంచినీరు రోడ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన చెందుతున్నారు. గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం త్రాగు సాగునీటికి పెద్దపీట వేసిన మండలం లోని మారముల ప్రాంతమైన మరిమడ్ల గ్రామం గంగిరెద్దుల కాలనీలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా కోసం ప్రతి గుడిసె ముందు నల్ల కనెక్షన్ ఇచ్చినప్పటికీ నీటి సరఫరా చేయడంలో పాలకులు అధికార యంత్రం నిర్లక్ష్యం వహించారు. అయితే తమ గుడిసె ముందు ఇచ్చిన ప్రతి నల్ల కనెక్షన్ కాంట్రాక్టర్ బిల్లుల కోసమే ఏర్పాటు చేశాడే తప్ప, తమకు నీటి సరఫరా చేయాలని ఉద్దేశంతో కాదని కాలనీవాసులు వాపోయారు. ఇంటి పన్ను నల్ల బిల్లు, ప్రతి ఏటా చెల్లించినప్పటికీ కనీసం మంచి నీటి వసతి మౌలిక వసతులైన రోడ్లను ఏర్పాటు చేయడం లేదని, త్రాగునీటికి నిత్యవసరాలకు వ్యవసాయ పొలాల వద్ద ఉన్న బోరు బావుల నుండి ప్రతి రోజూ బిందెలతో నీళ్లు తెచ్చుకుంటున్నామని అన్నారు, రాజకీయ పార్టీలకు నాయకులకు తాము ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకు వస్తున్నామని, ఓటు బ్యాంకు గా మాత్రమే తమను ఉపయోగించుకుంటున్నారు. కానీ గెలిచిన తర్వాత తమకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంలో ఏ ఒక్క నాయకుడు పట్టించుకోవడంలేదని అన్నారు. తమ కాలనీలో 30 గుడిసెలు చిన్న పిల్లలతో సహా 150 మందిమి నిసిస్తున్నమని, వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గంగిరెద్దుల కాలనీ పై దృష్టి సారించి కనీసం మంచినీటి వసతినైన కల్పించాలని వారు కోరుతున్నారు.

# దళిత బంధు డబ్బులు ఆపింది బీఆర్ఎస్ పార్టీయే

**- హుజురాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు**

హుజురాబాద్ / ప్రజాజ్యోతి : హుజురాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు పథకం ఆగడానికి కారణం ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని, కావాలనే దళితులను రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకాన్ని బంద్ చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని, అధికారంలో వాళ్లు ఉన్నప్పటికీ ఎందుకు దళిత బంధు డబ్బులను విడుదల చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కావాలనే దళిత బంధు డబ్బులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆపడం జరిగిందని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విధులు సక్రమంగా చేయకుండా చేసి సెలవు పై వెళ్లే విధంగా చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీయే అని ధ్వజమెత్తారు. దళిత బంధు డబ్బులు విడుదల చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగానే ఉందని ఇలాంటి రాజకీయాలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సోల్లు బాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ నియోజకవర్గ చైర్మన్ కుర్ర శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు యేముల పుష్పలత మైనారిటీ పట్టణ అధ్యక్షులు యండి అఫ్సర్ హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుశీల హుజురాబాద్ హనుమాన్ దేవస్థానం కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు మరియు ఆడెపు ఐలయ్య బండారి సదానందం రాంచంద్రం టేకుల శ్రావణ్ జక్కుల రమేష్ నర్సింగ్ బోరగాల రాజయ్య సోల్లు సునిత చల్లూరి విష్ణువర్ధన్ యండి సాదిక్ యండి రియాజ్ తదితరులు పాల్గొన్నడం జరిగింది.



# ప్రభుత్వ భూముల కబ్జాల విషయమై కలెక్టరుకు ఫిర్యాదు

**భయభ్రాంతులకు గురి చేస్తూ పరోక్ష దాడులకు దిగుతున్న భూకబ్జాదారులు**
**సామాజిక కార్యకర్త షేక్ సాబిర్ అలి**



జమ్మికుంట, ఫిబ్రవరి28( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప దేవాలయం దగ్గరలోని ప్రభుత్వ భూములు సర్వే నెం: 882,887,సర్వే నెం: 631, 629, 15వ వార్డు బిసి హస్టల్, ఆవాస విద్యాలయం,సర్వే నెం: 467 16వ వార్డు, ముస్లీం ఈద్గా,సర్వే నెం: 422, 431 కొత్తపల్లి, రామన్నపల్లి పరిధిలో సర్వే నెం: 92, 93, 368 ధర్మారం పరిధి లో అన్యాకాంత్రం, కబ్జాలకు సంబందించిన విషయమై ఆధారాలతో సహ కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశామని సామాజిక కార్యకర్త షేక్ సాబిర్ అలి అన్నారు..ఇందులో జమ్మికుంట వ్యాప్తంగా ప్రజా సంక్షేమం దృష్ట్యా గత ప్రభుత్వాలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.. కొందరు వ్యక్తులు వారికి ఉన్న రాజకీయ ప్రోద్భలంతో సదరు భూములను వెంచర్లు, అక్రమ నిర్మాణాల కోసమై ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తు స్థానిక రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారుల ప్రమేయంతో నిబంధనలకు విరుద్ధంగా సర్వే.నం. తారుమారు చేస్తూ తప్పుడు దృవపత్రములు, అనుమతులు మంజూరు చేయిస్తు విచ్చలవిడిగా భూ కబ్జాలకు పాల్పడమే కాకుండా సరియైన లబ్ధిదారులకు కేటాయించబడిన నివేశన స్థలాలను సహితం ఆక్రమించుకొని ప్రశ్నించిన వారిపై తప్పుడు ఫిర్యాదులతో పాటు ప్రతక్ష, పరోక్ష దాడులకు దిగుతు ధానార్జనే ధ్యేయంగా రెచ్చిపోతున్న భూ కబ్జాదారులను నిలువరించే విధంగా కలెక్టర్ గారి పర్యవేక్షణలో జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేకమైన విచారణ కమిటిని ఏర్పాటు చేస్తు భాద్యులపైన శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇట్టి విషయంపై కలెక్టర్ గారు హుజురాబాద్ ఆర్.డి.ఓ గారిని విచారణకు ఆదేశిస్తూ నివేదికను అనుసరించి బాధ్యులపై కఠిన చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో పాత సత్యం, మేడిపల్లి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఓసిపి ఫైవ్ ను సందర్శించిన సింగరేణి సేఫ్టీ జిఎం

గోదావరిఖని, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) సింగరేణి జిఎం సేఫ్టి(ఆర్.జి రీజియన్) కే.రఘు కుమార్ మంగళవారం జీ.డి.కే ఓసి 5 ని సందర్శించారు. ఓ సి పి లో తీసుకుంటున్న భద్రతా చర్యలను పరిశీలించారు.రక్షణకు సంబంధించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. రక్షణ సూత్రాలను తప్పకుండా పాటించాలని, ప్రతి ఒక్కరు రక్షణ పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తం గా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. సేఫ్టీ జిఎం తో పాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్, వెంకట్ రావు, ప్రాజెక్ట్ మేనేజర్ రామస్వామి , కాలిరీ మేనేజర్ అనిల్ గాబలే , సేఫ్టీ ఆఫీసర్ సార్ పి. శ్రీనివాస్ పాల్గొన్నారు



## ఇంటర్ పరీక్షలకు అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లు సిద్ధం

గంభీరావుపేట ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి ): రాష్ట్రంలో రేపటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో 400 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లు చేశామని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి హాజరు కావాలి ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతి ఉండదని పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని కళాశాల చుట్టుపక్కల 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ నాయక్ అన్నారు.

## మంత్రి పొన్నంపై అనుచిత వాక్యాలు చేయడం సరికాదు

**తూము జలపతి..**



రుద్రంగి ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):మంత్రి పొన్నం పై అనుచిత వాక్యాలు చేయడం సరికాదు అని రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము జలపతి అన్నారు.మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎంపీ బండి సంజయ్ పై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం సెంటిమెంట్ తో కరీంనగర్ ఎంపీగా గెలిచి గడచిన ఐదేళ్లలో మతం పేరుతో యువతను రెచ్చగొట్టడం తప్ప కరీంనగర్ నియోజకవర్గానికి చేసిందేమిటని ప్రశ్నించారు.గతంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ప్రస్తుత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ స్వరాష్ట్రం కోసం పార్లమెంటులో కొట్లాడి పెప్పర్ స్ప్రే దాడిని సైతం తట్టుకొని తెలంగాణ బిల్లు పాస్ అయ్యేలా చేసిన మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే మీరు సంస్కారం ఏంటో తెలుస్తుందని మండి పడ్డారు.కేవలం మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం మానేసి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు రాముడు అవతారమెత్తి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.వంకర భాషను మాట్లాడం మానుకొని పద్ధతిగా ప్రవర్తించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో డీసీసీ కార్యదర్శి చేలుకల తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి,మండల శాఖ ఉపాధ్యక్షులు తర్రె మనోహర్, బీసీ సెల్ అధ్యక్షుడు గండి నారాయణ,పల్లి గంగాధర్, సిరికొండ రవీందర్,తర్రె లింగం, గంధం మనోజ్, అక్కేనాపెల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, శెంకర్, గంగా నర్సయ, జెలందర్, మహేష్,శివ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న పట్నాలు అగ్నిగుండ మొక్కులు చెల్లించుకున్న భక్తులు

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూ ర్,కోజన్ కొత్తూర్ గ్రామంలలో గత మూడు రోజులుగా జరుగుతున్న జాతర మహోత్సవం కనుల పండుగగా జరిగింది. ఆలయంలో మల్లన్న పట్నాలు వేసి ,అగ్నిగుండం మొక్కులు భక్తులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లు నల్ల రామ్ రాజు,నల్ద రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల వెంకట్ ,నాయకులు బజన్నోల శ్రీదర్, మహేందర్ సుధాకర్, శ్రీను,పురుషోత్తంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సంస్కారహీనుడు ఎంపీ బండి సంజయ్

**పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు సిగ్గు చేటు**
**చేసిన అభివృద్ధి లేక కాంగ్రెస్ నేతలపై విమర్శలు**
**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు**
**కవ్వంపల్లి సత్యనారాయణ**

కరీంనగర్, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): సంస్కారహీనుడు, అవివేకి ఎంపీ బండి సంజయ్ అని, కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి చేసిందేమి లేక కాంగ్రెస్ నేతలపై విమర్శలు చేస్తున్నాడని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన పాదయాత్రలో భాగంగా సోమవారం కోహెడ మండలంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి డబ్బులు ఇచ్చారా, మరుగుదొడ్లు కట్టించారా, రేషన్ బియ్యం ఉచితంగా ఇచ్చారా, అని అవివేకిగా మాట్లాడిన బండి సంజయ్ కుమార్ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అని తెలుసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. జాతీయ ఆహార భద్రత పథకం అమలు చేయడంతో పాటు గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించి ఇస్తే వాటిని కొనసాగిస్తున్న నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదని మాట్లాడడం పట్ల వారి అసత్యలకు నిదర్శనం అన్నారు. పొన్నం ప్రభాకర్ ని, వారి తల్లి ని ఉద్దేశించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల తాను ఎంతటి సంస్కారహీనుడో అర్థమవుతుందన్నారు. అయోధ్య రామాలయం గురించి గానీ రాముడు అయోధ్యలో పుట్టిన విషయం గురించి గానీ పొన్నం ప్రభాకర్ లేదా ఇతర కాంగ్రెస్ నేతలు ఎవరు ఏనాడూ ప్రశ్నించలేదని, అలాగే రామాలయ నిర్మాణం కోసం చందాలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఉన్నారన్న వాస్తవాలను బండి సంజయ్, ఆ పార్టీ నేతలు తెలుసుకోవాలన్నారు. ఎంపీ బండి సంజయ్ ప్రజలలో తన ఉనికిని చాటుకునే ప్రయత్నంలో భాగంగానే అబద్ధాలను అనవసరంగా పొన్నం ప్రభాకర్ కి ఆపాదించి, తప్పు మీద తప్పు చేస్తున్నారన్నారు. కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం, ఎన్నికల సమయంలో యువతను వారి యొక్క పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి చీకటి ఒప్పందం మేరకే కేసీఆర్ తో విభేదాలు ఉన్నట్లుగా ప్రజల ముందు నటించి, దొంగ దీక్ష చేపట్టి హైడ్రామా చేసి అరెస్టు అయిన బండి సంజయ్ త్వరలోనే కెసిఆర్ ను అరెస్టు చేస్తామని, కెసిఆర్ కు కరీంనగర్ జైల్లో గదులు సిద్ధం చేశానని ప్రకటించి జారుకున్నారు తప్ప ఏనాడు తాను ప్రజా సమస్యల గురించి కొట్లాడింది లేదన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజలతో మమేకమై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొన్నటి బిఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామీణ స్థాయి నుండి ప్రజా సమస్యలపై గొంతు ఎత్తి పోరాడి, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేసి, నేడు సుస్థిరమైన పరిపాలన అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే ఎంపీ బండి సంజయ్ మాత్రం పార్లమెంటు ఎన్నికల ముందు ప్రజల ముందుకు వచ్చి చేసింది చెప్పుకోవడానికి ఏమీ లేక అసంబద్ధమైన సంస్కారహీనమైన మాటలు మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడన్నారు. ఈ విధమైన బండి సంజయ్ వైఖరిని జిల్లా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి అభివృద్ధి నిరోధకుడు సంస్కారహీనుడు దివాలా కోరు బండి సంజయ్ గ్రామాలకు వస్తే తరిమికొట్టాలని, చెప్పుల దండలతో స్వాగతించాలని కాంగ్రెస్ శ్రేణులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

# కేంద్రంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలి



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి) :జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల మూల్యాంక మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నంచర్ల రాజేష్ పేర్కొన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా పరిధిలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మండలానికో మోడల్ జూనియర్ కళాశాల, బీసీ, ఎస్సీ, మైనార్టీ గురుకుల కళాశాలలు, కస్తూర్బా విద్యాలయాలతో పాటు ప్రైవేట్ కళాశాలల్లో వేలాది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తుండగా , ఆయా కళాశాలల్లో వందలాది ప్రభుత్వ, ప్రవైట్ అధ్యాపకులు విధులు నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలల్లో (వేసవి కాలం) ఇంటర్మీడియేట్ పరీక్షల మూల్యాంకనం కోసం అనేక ఇబ్బందులకు గురైతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు తరలివెళ్తున్నామన్నారు. ఇంటర్మీడియేట్ పరీక్షల మూల్యాంకనం విధులు నిర్వహించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లు జగిత్యాల జిల్లాలోని వివిధ మండలాల నుండి సుమారు 40 నుండి 90 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియేట్ పరీక్షల మూల్యాంకన కేంద్రానికి తరలివెళ్లాల్సి వస్తుండడంతో అధ్యాపకులు సకాలంలో కరీంనగర్ మూల్యాంకన కేంద్రానికి చేరుకునేందుకు తీవ్ర ఇబ్బందులకు గురైతు మానసిక ఆవేదన చెందుతున్నారు. కొందరు మహిళా అధ్యాపకులు మనోవేదనకు గురైతూ మూల్యాంకనం విధులను సరిగా నిర్వహించలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఇంటర్మీడియట్ బోర్డు పలు నూతన జిల్లాల్లో ఇప్పటికే నూతన ఇంటర్మీడియేట్ స్పాట్ వాల్యూయేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికి నూతన జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయకపోవడం చాలా శోచనీయం , బాధాకరం అని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల యందు ఇంటర్మీడియట్ పరీక్షల మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేసేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని.కావున జగిత్యాల జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ అధ్యాపకులు ప్రిన్సిపాళ్ళ ఇబ్బందులను ముఖ్యంగా మహిళా అధ్యాపకులు మొత్తం దాదాపు 350 పైగవున్నరన్నారు. మా ఇబ్బందులను ప్రభుత్వ పెద్దల్లు, ఇంటర్మీడియట్ బోర్డు పై అధికారులు దీని పై దృష్టి సారించి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియేట్ పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, జువ్వాడి నర్సింగ్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో మంగళవారం శాస్త్రి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరో రెండు గ్యారెంటీలు . గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు, రెండు వందల యూనిట్ల కరెంటు ఫ్రీ ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు ల ఫోటోలకు పాలాభిషేకం చేశారు .అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు గ్యారెంటీ పథకాలపై ఎలక్షన్లో హామీ ఇచ్చామని అదేవిధంగా వెంటనే గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందజేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపణలు మానుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులు అవినీతి ద్వారా రాష్ట్రం అప్పులో ఊబిలో ఉందని దానిని రేవతి రెడ్డి ప్రజలకు అన్ని సౌకర్యాల కల్పన, ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని, ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కౌన్సిలర్ లు మర్రి సహదేవ్, రాజయ్య, మార్గం గంగాధర్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, పిప్పర రాజేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ ,ఎర్రోళ్ల హనుమాన్లు, చరణ్ సింగ్, కొమ్ముల సంతోష్, శంకర్, జాజాల రాజ్కుమార్, సుంకేట ఆనంద్ , షేక్ మొహమ్మద్, షకీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి

**కాంగ్రెస్ యువనేతలు తాటిపర్తి రాంచంద్రారెడ్డి, బాలక్రిష్ణ రెడ్డి**

బీరుపూర్, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల్ తాళ్ళదర్మారం గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తనయులు తాటిపర్తి రాంచందర్ రెడ్డి బాలక్రిష్ణ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండి కాపాడాలని గౌడ వృత్తి అన్నింటి కన్నా ప్రమాదకరమైందని వారికి ధైర్యానిస్తు అమ్మవారి ఆసిస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అనంతరం వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ ఎంపీపీ మసర్ధి రమేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అయన వెంట ఉన్నారు.





## ప్రభుత్వ కళాశాలకు గోడ గడియారాలు వితరణ

గంభీరావుపేట ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గంభీ రావుపేట నందు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షలలో సమయపాలన పాటించుట కొరకు పరీక్షా కేంద్రంలో ఉన్నటువంటి 8 గదులకు గడియారాలు ఇరిగి భాను వితరణ చేశారుఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ నాయక్ మరియు అధ్యాపక బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే అర్హత లేని బండి సంజయ్

**ఎం పి బండి సంజయ్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**
**ఇంగిలే రామారావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు**



జమ్మికుంట, ఫిబ్రవరి27( ప్రజా జ్యోతి): ప్రజాహితయాత్రలో రవాణా,బీసీ సంక్షేమమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.. చట్టపరమైన తీసుకోవాల్సిందిగా కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పార్లమెంట్లో ఎన్నడైన బీసీల గురించి మాట్లాడినరా అని ప్రశ్నించారు..రెచ్చగొట్టే మాటలు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోని రాజకీయ అవగాహన లేని మూర్ఖునవాని అన్నారు...పొన్నం ప్రభాకర్ గారి గురించి మాట్లాడేది నువ్వు నీ తల్లికి పుట్టుంటే ఇంకొకరి తల్లి గురించి ఇలా మాట్లాడవు అని,అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానాన్ని ప్రవేశపెట్టేలా కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పేరు తీసే అర్హత లేని బీసీ వ్యతిరేకివి నువ్వు అని ఎద్దేవా చేశారు.. హిందువుల మనోభావాలను నీ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటూ మతం ముసుగులో దేవుడే నిన్ను అసహ్యించుకునేలా ప్రవర్తించే నువ్వు దైవంశ సంభూతుడు అయోధ్యను సుభిక్షంగా పరిపాలించిన రాముని పేరు తీసి అపవిత్రం చేయొద్దని అన్నారు..హిందూ ధర్మం స్త్రీని గౌరవించడం నేర్పుతుంది అమ్మను ఆరాధించటం నేర్పుతుంది అని సభ్య సమాజం తలదించుకునేలా స్త్రీల పట్ల అగౌరవంగా మాట్లాడడం విజ్ఞత లేని నీ మాటలకు నిదర్శనం అన్నారు..

## శ్రీ లక్ష్మీనరసింహా స్వామిని దర్శనం చేసుకున్న డిఎస్పీ రఘుచందర్



బీరుపూర్,ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల కేంద్రంలో జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు స్వాగతం పలుకుతూ అభిషేకం అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ జాతర ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని భక్తులు సహకరించాలని ఆయన కోరారు. డీఎస్పీ వెంట ఎంపీపీ మసర్తి రమేష్, దేవస్థానం చైర్మన్ ఏనుగంటి సామ్రాట్, ఈవో సంకటాల శ్రీనివాస్, సిఐ అరిఫ్ అలీ ఖాన్, సారంగాపూర్ ఎస్సై తిరుపతి, బీరుపూర్ ఎస్సై గౌతమ్ పోవర్, కమిటీ సభ్యులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ఆరు లక్షల రూపాయలు ఇప్పించాలని విద్యాశాఖ అధికారులకు

**మాజీ సర్పంచ్ అన్నమనేని రఘుపతిరావు ఫిర్యాదు**
**అధికారుల ఆదేశాలతో పాఠశాలలో సమావేశం**




సుల్తానాబాద్ ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రత్యేక అధికారి దేవేందర్ ప్రధానోపాధ్యాయులు ఇతర కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు మాజీ సర్పంచ్ అన్నమనేని రఘుపతిరావు తాను పాఠశాల గదుల నిర్మాణం కోసం ఎన్నారై ఎలిగేటి రాములు ఇతర కమిటీ సభ్యులు తీర్మానం చేసి తనకు 10 లక్షల రూపాయలు అప్పగించారని 10 లక్షలకు బదులు ఇంకా ఆరు లక్షల రూపాయల అదనంగా కావడంతో నాకు రావలసిన ఆరు లక్షల రూపాయలు ఇప్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మాజీ సర్పంచ్ అన్నమనేని రఘుపతి రావు మంగళవారం జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసి హాజరైన ముగ్గురు కమిటీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులతో చర్చించడం జరిగిందని ప్రత్యేక అధికారి దేవేందర్ తెలిపారు కాగా ఎన్నారై ఎలిగేటి రాములు నుండి తనకు 6 లక్షల రూపాయలు ఇప్పించాలని అన్నమనేని రఘుపతిరావు కమిటీ సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధుల ముందు వివరించారు సమస్య పరిష్కారం కోసం నివేదిక రూపంలో జిల్లా అధికారులకు అందజేసిన తర్వాత తిరిగి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రత్యేక అధికారి దేవేందర్ ప్రధానోపాధ్యాయులు బషీర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల్ రమేష్ పంచాయతీ కార్యదర్శి కనకరాజ్ గుడుగుల సతీష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు పొన్నం చంద్రమౌళి గౌడ్ కమిటీ సభ్యులు ఎలిగేటి రామస్వామి మనోహర్ రావు మూల హరీష్ గౌడ్ రాజమల్లు శంకర్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మీయ సమ్మేళనం లో పూర్ణచందర్రావు ను ఘనంగా సన్మానించిన

**తెలంగాణ కుమ్మర జర్నలిస్టుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ టి.కే .శ్రీనివాస్**



సుల్తానాబాద్ ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి) సోమవారం హైదరాబాద్ లో జరిగిన కుమ్మర శాలివాహన కుల బంధువులు ఆత్మీయ సమ్మేళనానికి విశిష్ట అతిథిగా వచ్చిన జే. పూర్ణచంద్ర రావు ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ గా , ఎస్పీగా డిఐజిగా, ఐజీగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో, తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ ఎండీగా, ఏసీబీ డి జీ గా ఉద్యోగ బాధ్యతలతో సేవలందించిన ఈ మధ్య కాలంలోనే పదవీ విరమణ చేసి బహుజన సమాజ్ పార్టీలో ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర క్యాడర్లో చేరి బహుజనలకు రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్న పూర్ణచంద్రరావు కు తెలంగాణ కుమ్మర శాలివాహన కుల బంధువులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని, పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని మహాత్మ జ్యోతిబాపూలే ఫౌండర్ సభ్యులు డాక్టర్ రవిశంకర్ ప్రజాపతి , బీసీ సమాజ్ అధ్యక్షులు సగెం సూర్యారావు ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర జర్నలిస్టుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ టి.కే .శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమ నాయకుడు రాచర్ల వెంకన్న, బీసీ సమాజ్ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోటపల్లి బాలామణి, లతోపాటు అనేకమంది నాయకులు అతిరథ మహారథులు కుమ్మర బంధువులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు సమర్పించాలి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి.నతానియల్**

పెద్దపల్లి ప్రతినిధి,,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -27: స్పోర్ట్స్ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయంలో సమర్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి.నతానియల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ అర్హత గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులను వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయిన్ పల్లి, హైదరాబాద్, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల బాలుర (ఆదిలాబాద్ జిల్లా), కిన్నెరసాని బాలుర (బి.డి. కొత్తగూడెం జిల్లా), ఉట్నూర్ బాలుర (ఆదిలాబాద్ జిల్లా), కొత్తగూడ బాలుర (మహబూబాబాద్ జిల్లా). ఆసిఫాబాద్ బాలికలు (కె. బి ఆసిఫాబాద్ జిల్లా), కాచనపల్లి బాలికలు (బి.డి. కొత్తగూడెం జిల్లా) పాఠశాలలలో 2024-25 సంవత్సరమునకు గాను 5వ తరగతి లో ప్రవేశాల కొరకు ధరఖాస్తుల స్వీకరిస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయ పని వేళల్లో సమర్పించాలని, విద్యార్థుల వయస్సు 2024 ఆగస్టు 31 నాటికి (9) నుండి (11) సంవత్సరాల లోపుఉండాలని , జిల్లా స్థాయి కమిటి ద్వార దేహ దారుడ్య పరీక్షల అనంతరం ఎంపిక చేయబడు తుందని, కరీంనగర్ జిల్లాలో మార్చి 4 నుంచి 6 వరకు ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9059175379 నందు సంప్రదించాలని పి.నతానియల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి కార్మికులకు రూ. కోటి ప్రమాద భీమా

**ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందం**
**సంతకాలు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి జి ఎం,సింగరేణి సి అండ్ ఎం డి**



గోదావరిఖని, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు రుకోటి ప్రమాద బీమాను ప్రకటించింది. మంగళవారం సెక్రటేరియట్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ,సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మధ్య ఒప్పందం జరిగింది.సింగరేణి తరపున సంస్థ చైర్మన్ ఎన్.బలరాం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి చీఫ్ జనరల్ మేనేజర్ కె. భాస్కర రావు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.బ్యాంకులో శాలరీ ఎకౌంటు ఉన్న ప్రతి సింగరేణి కార్మికుడికి రూ.కోటి ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దేశంలో మరెక్కడా లేని విధంగా ఈ పథకాన్ని సింగరేణిలో మొట్ట మొదటి సారిగా అమలు జరుపుతున్నామని చెప్పారు.ఉప ముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణిలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని,రూ. కోటి ఇన్సూరెన్స్ పథకం ఒక చారిత్రాత్మక సంఘటన అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు , సీతక్క, కొండా సురేఖ తో పాటు 13 మంది సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి

**పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ శ్రేణుల పిర్యాదు**



సిరిసిల్ల, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ శ్రేణుల పిర్యాదు చేశారు. బండి సంజయ్ వెంటనే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, మాజీ పీసీసీ మెంబర్ నాగుల సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, పట్టణ కార్యదర్శి మ్యాన ప్రసాద్, వైద్య శివప్రసాద్, దుబాల వెంకటేశం, స్వర్గం రాజు, గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నంపై బండి సంజయ్ వ్యాఖ్యలు సిగ్గు చేటు

**బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



వేములవాడ, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): వేములవాడపట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుచంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. తదనంతరంస్థానిక పోలీస్ స్టేషన్లో బండి సంజయ్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల సిగ్గు చేటని అన్నారు. బండి సంజయ్ వెంటనే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు, పుల్కం రాజు, సగ్గు పద్మ, బొజ్జ భారతి, వస్తాద్ కృష్ణ, అక్కేనపల్లి నరేష్, లింగంపల్లి కిరణ్, కూరగాయల శ్రీశైలం, గంజి జైపాల్, ముంజ ఉమేందర్, ముప్పిడి శ్రీధర్, సాబీర్, నాగుల విష్ణు, నాగుల మహేష్, దూలం భూమేష్, మహమ్మద్ వలీ, కోలకాని రాజు, వనపర్తి శంకర్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిని సన్మానించిన పిఎసిఎస్ చైర్మన్

మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి మొట్టమొదటిసారిగా సందర్శించిన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ను మంగళవారం సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో సన్మానించినారు. అలాగే కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుదుదుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు, సోషల్ మీడియా జిల్లా చైర్మన్ ఆరెల్లి కిరణ్ గౌడ్ లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ సహకార సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను అడిగితెలుసుకున్నారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలు, శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో మంథని సహకార సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసిపేట బాపు, నాయకులు పర్శవేన మోహన్, పొనగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిరోజ్ పాషా పాదయాత్రకు సంఘీభావం



వేములవాడ, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలిస్తే కామారెడ్డి జిల్లాలోని బడా పహాడ్ కు పాదయాత్ర చేస్తానని కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మొక్కుకున్నాడు. అనంతరం ఆది శ్రీనివాస్ గెలవడంతో ఫిరోజ్ పాషా మొక్కు చెల్లించుకోవడం కోసం బావుసాయిపేట నుండి బడా పహాడ్ కు పాదయాత్ర ప్రారంభించాడు. మంగళవారం కామారెడ్డి జిల్లాలోని రెడ్డిపల్లికి ఫిరోజ్ పాషా చేరుకోగా, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్ సంఘీభావం తెలిపి, పాషాను శాలువాతో సన్మానించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది కార్తీక్, మాజీ సర్పంచ్ కదిరే రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు మానుపటి పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ అభివృద్ధికి ఎస్డీఎఫ్ నిధులు రూ.1.33 కోట్లు మంజూరు



వేములవాడ, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): వేములవాడ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో ఎస్డీఎఫ్ నిధులు రూ.1.33 కోట్లు మంజూరయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గనికి వివిధ అభివృద్ధి పనులకు కోసం 10 కోట్ల నిధులను మంజూరు చేశారు. కాగా వేములవాడకు మంజూరయిన నిధులను కుల సంఘ భవనాలకు,మహిళా సమైక్య భవనాలకు, పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనులకు, ఇతర అభివృద్ధిపనులకు కేటాయించనున్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీ బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు యండి సాహెబ్ హుస్సేన్




వీణవంక (ప్రజాజ్యోతి ఫిబ్రవరి 27)సోమవారం రోజున ప్రజాహితయాత్రలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మాత్యులు పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూపార్లమెంట్లో ఎన్నడైన బీసీల గురించి మాట్లాడిన ముఖమేనా రెచ్చగొట్టే మాటలు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోని రాజకీయ అవగాహన లేని మూర్ఖునివి నువ్వు నువ్వా పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడేది నువ్వు నీ తల్లికి పుట్టింటే ఇంకొకరి తల్లి గురించి ఇలా మాట్లాడవు అసెంబ్లీలో బీసీ కుల గణన తీర్మానాన్ని ప్రవేశపెట్టేలా కృషి చేసిన గౌరవ బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పేరు తీసే అర్హత లేని బీసీ వ్యతిరేకివి నువ్వు హిందువుల మనోభావాలను నీ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటూ మతం ముసుగులో దేవుడే నిన్ను అసహ్యించుకునేలా ప్రవర్తించే నువ్వు దైవంశ సంభూతుడు అయోధ్యను సుభిక్షంగా పరిపాలించిన రాముని పేరు తీసి అపవిత్రం చేయొద్దు.హిందూ ధర్మం స్త్రీని గౌరవించడం నేర్పుతుంది అమ్మను ఆరాధించటం నేర్పుతుంది నీలాగా సభ్య సమాజం తలదించుకునేలా స్త్రీల పట్ల అ గౌరవంగా మాట్లాడడం విజ్ఞత లేని నీ పిచ్చి మాటలకు నిదర్శనం అసలు నీకు రాజకీయ అవగాహన లేదు. నీలాంటి వాళ్లు ఎప్పుడు ఎలా మాట్లాడుతారు తెలియక జనం కొన్నిసార్లు నవ్వుకుంటున్నారు మరికొన్నిసార్లు అసహ్యించుకుంటున్నారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రతి మహిళ, తల్లిని గౌరవించే ప్రతి ఒక్కరూ,నిన్ను ఓడించి తీరుతారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ అధ్యక్షులు గంగాడి రాజిరెడ్డి , నల్ల కొండల్ రెడ్డి, నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డీ, ఈదునూరి పైడి కుమార్, అడిగొప్పుల సంపత్, చొక్కా రావు, నల్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబాల రంగయ్య,, సార్ల మధునయ్య, జున్నుతుల రాజిరెడ్డి, సంధి సురేందర్ రెడ్డి, మదాసు సునీల్,పానుగంటి మధుకర్, ఒద్దపల్లి కొమురయ్య,ఎండీ అన్వర్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపి వ్యాఖ్యల పై పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి




గంభీరావుపేట ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై వారి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాని ఖండిస్తూ సంజయ్ పై కేసును నమోదు చేసి అరెస్టు చేయాలని స్థానిక గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్ కు కంప్లైంట్ పత్రాన్ని ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాపా గారి రాజు ఎంపీటీసీ ఈ పరిస రాములు సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్వీర్ జోగు సురేష్ ఎలుక రాజు అజ్మీర భాస్కర్ పంతం సురేష్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లాస్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. తధానంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బండి సంజయ్ తన స్థాయి మరిచి ఎంపీ ఎలక్షన్లో ఓటమి భయంతో మైండ్ పనిచేయక పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడడాన్ని ఖండిస్తూ తక్షణమే పొన్నం ప్రభాకర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనియెడల ఎంపీ బండి సంజయ్ కుమార్ ను ఎక్కడైనా అడ్డుకుంటామని అన్నారు.



## బండి సంజయ్ మహిళలకు క్షమాపణ చెప్పాలి

### జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): పొన్నం ప్రభాకర్ పై కరీంనగర్ పార్లమెంటరీ సభ్యులు బండి సంజయ్ చేసిన వాక్యాలను కరీంనగర్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఇందిరా చౌక్ వద్ద మంగళవారం ఆమె మాట్లాడుతూ మహిళా లోకాన్ని బాధపడేటట్లు మాట్లాడిన సంజయ్ ముక్కు నెలకు రాసి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం బండి సంజయ్ పై చట్టరీత్య చర్య తీసుకోవాలని కరీంనగర్ సిపికి పిర్యాదు చేశారు. ఈ కార్యక్రంలో చెర్ల పద్మ, నేరెళ్ల కవిత, సుజాత, జ్యోతి రెడ్డి, లావణ్య, స్వప్న, మహాలక్షిమి, సత్య తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరు

### కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ హర్షం




సిరిసిల్ల, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారం, కేకే మహేందర్రెడ్డి చొరవతో రెండు కోట్ల రూపాయలు మంజూరు కావడంపై సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రెండు కోట్ల రూపాయలను గర్ల్స్ స్కూల్ లలో మూత్రశాలలు బోర్లకు, ప్రతి వార్డులో డ్రైనేజీలు, రోడ్డు నిర్మాణ పనులకు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, జిల్లా నాయకులు వైద్య శివప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు స్వర్గం రాజు, నక్క నరసయ్య, రఫీ, అస్లాం, నల్ల శ్రావణ్, గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయ అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా బుగ్గారం మండల తహసీల్దార్ కార్యాలయ అధికారులపై సమాచార హక్కు రక్షణ వేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తిరునగరి శ్రీనివాస్ మంగళవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంత రావుకు ఫిర్యాదు చేశారు. బుగ్గారం గ్రామంలోని సర్వే నంబర్ 12లో ఓ వ్యక్తి 4 గుంటల భూమి పట్టా మార్పిడి సాధాబైనామ ద్వారా చేసుకున్నాడని అందుకు సంబందించిన వివరాలు కోరుతూ ఆర్టిఐ ద్వారా ధరఖాస్తు చేసుకోగా సమాచారం అందుబాటులో లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్టిఐ ద్వారా కోరిన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న బుగ్గారం మండల తహసీల్దార్ కార్యాలయ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ కోరారు.

## బండి సంజయ్ పిచ్చాసుపాత్రిలో వెంటనే చేర్పించాలి

### జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్

కరీంనగర్, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): ఎంపీ బండి సంజయ్ మంగళవారం చిగురుమామిడి మండలంలో జరిగిన ప్రజాహిత యాత్రలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ మండిపడ్డారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ కి దమ్ము ధైర్యం ఉంటే ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలి తప్ప వ్యక్తిగత దూషణలతో పాటు మహిళ లోకాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం సరైందికాదన్నారు. తక్షణమే మంత్రి పొన్నం క్షమాపణలు చెప్పనియెడల బండి ప్రజాహిత యాత్రను అడ్డుకుంటామని హెచ్చరించారు. కేవలం దేవుని పేరుతో రాజకీయాలు చేసే బండి సంజయ్ కి ఓటమి ఖాయం అయిందని అన్నారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ ప్రజలు మళ్లీ కార్పొరేటర్ కి కూడా ఎన్నుకోరని హితవు పలికారు. పొన్నం ప్రభాకర్ పై ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ నగర బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, సిటీ కాంగ్రెస్ నాయకులు వంగల విద్యాసాగర్, గంగుల దిలీప్, అక్బర్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.





## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు

మంథని, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) : జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. దీంతో ఆయా కేటగిరీలకు చెందిన వాళ్లంతా తమతమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పెద్దపెల్లి సెలెక్షన్ గ్రేడ్ మార్కెట్ చైర్మన్ పదవి ఎస్సీ వర్గానికి రిజర్వ్ అయింది. సుల్తానాబాద్, మంథని, కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీలు జనరల్ కేటగిరి, రామగుండం జూలపల్లి మార్కెట్ కమిటీ బీసీ వర్గానికి రిజర్వ్ అయ్యాయి.కాగా ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టీ వర్గానికి రిజర్వ్ చేశారు.

## రుద్రంగి మండలంలో అభివృద్ధి పనులకు ప్రత్యేక అభివృద్ధి నిధులు(SDF) మంజూరు..

రుద్రంగి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గనికి వివిధ అభివృద్ధి పనులకు కోసం 10 కోట్ల నిధులను మంజూరు చేయగా,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి చొరవతో ప్రభుత్వ విప్,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక అభివృద్ధి నిధుల(SDF) నుండి రుద్రంగి మండల కేంద్రంలోని వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా కుల సంఘ భవనలకు,మహిళా సమైక్య భవనాలకు, పాఠశాల అభివృద్ధి పనుల కొరకు, ప్రజలకు త్రాగునీరు సౌకర్యార్థం నూతన బోరు బావులకు,మోటార్లకు గ్రామంలోని ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం 59 లక్షల రూపాయలు నిధులు మంజూరి అయ్యాయని తెలిపారు..కాగా రుద్రంగి మండల పరిధిలో నిధుల విడుదలకు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మండల ప్రజలు,కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## జగిత్యాల కౌన్సిలర్లకు విప్ జారీ

**జడ్పీ సీఈవోకు అతరైజ్డ్ లెటర్ అందజేసిన బీఆర్ఎస్ నాయకులు**



జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): ఫిబ్రవరి 28 బుధవారం రోజున జరిగే పురపాలక సంఘ చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిల్ సభ్యులకు విప్ జారి చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసిఆర్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు అతరైజ్డ్ లేటర్ ఇవ్వడం జరిగిందని ఈ అతరైజ్డ్ పత్రాన్ని ఎన్నికల అధికారి జెడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, దావ సురేష్, వొల్లెం మల్లేశం, అల్లాల ఆనందరావు, నీలి ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# భూ వ్యవహారాల్లో ఇద్దరిపై కేసు నమోదు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



సిరిసిల్ల, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి):తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భూ సమస్యల్లో జోక్యం చేసుకొని భూ కబ్జాలకు పాల్పడుతూ, నకిలీ భూ పత్రాలు సృష్టించి ప్రజలను మోసం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న తంగళ్ళపల్లి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులపైతం గళ్ళపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా భూ కబ్జాలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు ధైర్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూతంగళ్ళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ శివారులో గత 45 సంవత్సరాల క్రితం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుర్రం అంజయ్య కొనుగోలు చేసిన భూమిలో వ్యవసాయం చేసుకుంటుండగా తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన కోడి అంతయ్య అనే వ్యక్తి అట్టి భూమిని అక్రమించాలనే ఉద్దేశంతో గుర్రం అంజయ్యను మరి కుటుంబ సభ్యులను బెదిరించి కొంత భూమిని కబ్జా చేసినందుకు అతనిపైన కేసు నమోదు చేయడం జరిగిందని, తంగళ్ళపల్లి శివారులోని శోభ అనే మహిళ యొక్క భూమిని కబ్జా చేయాలనే ఉద్దేశంతో వారి భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కోడి అంతయ్య పైన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. భూమి పత్రాలు లేకున్నా నకిలీ భూ పత్రాలు సృష్టించి మోసం చేసి డబ్బులు తీసుకున్న వట్టిమల్ల శ్రీనివాస్ పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. భూమి లేకున్నా ఉన్నట్టు నమ్మించి నమ్మకం చేసిన వ్యక్తి పైన కేసు నమోదు తంగళ్ళపల్లి మండలంలోని అంకుషాపూర్ దారిలో గల సర్వేనెంబర్ 160లో ఉన్నటువంటి రెండు గంటల భూమి తన పేరును లేక పోయినా ఉన్నదని నమ్మించి, చిలుక శ్రీనివాస్ అనే వ్యక్తితో ఒప్పందం చేసుకొని అతని వద్ద నుండి 8 లక్షల 40 వేల రూపాయలు తీసుకున్న వట్టి మల్ల శ్రీనివాస్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో భూకబ్జాలు చేస్తూ, నకిలీ భూ పత్రాలు సృష్టించి బెదిరింపులకు పాల్పడే వారి సమాచారం వారి నేర ప్రవృత్తి ప్రజలు ధైర్యంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.

## ఖాళీగా ఉన్న పోస్టులకు మార్చ్ 2 లోగా దరఖాస్తు చేసుకోవాలి

**డి.ఎం.అండ్ హెచ్. ఓ. ప్రమోద్ కుమార్**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి -27: జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం క్రింద (13) రకాల పోస్టులలో, వైద్యాధికారి (09), దంత వైద్యాదికారి (01), యం.ఎల్.హెచ్.పి. (09), స్టాఫ్ నర్స్ (25), సైకాలజిస్ట్ (01), ఎర్లీ ఇటర్వెన్షనిస్ట్ కమ్ స్పెషల్ ఎడ్యుకేటర్ (01), అడియోలజిస్ట్ / స్పీచ్ థెరపిస్టు (01), పార్మాసిస్ట్ (02), వి.సి.సి.ఎమ్ (01), డి.ఇ.ఒ కమ్ అకౌంటెంట్ (01), ఏ.ఎన్.ఎం.(07), ఆప్టోమెట్రిస్ట్ (01), సపోర్టింగ్ స్టాఫ్ (01) లను కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిపై మొత్తం (60) పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తులను మార్చ్ 2న సాయంత్రం 5గంటలలోపు అప్లికేషన్ ఫీజు మూడు వందల రూపాయలు (వికలాంగులకు, ఎస్.సి., ఎస్.టి లకు మినహాయింపు) డి.డి. ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పేరున తీసి, కార్యాలయంలో సమర్పించాలని, ధరఖాస్తు ఫారమ్, విద్యార్హత, ఇతర వివరాలు జిల్లా వెబ్సైట్ www.peddapalli.telangana.gov.in నందు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు.గతంలో జనవరి 10న జారీచేసిన నోటిఫికేషన్ లు ఆర్.బి.ఎస్.కె. క్రింద డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డి ఈ ఐ సి) లోని (12) పోస్టుల నియమాకం నోటిఫికేషన్ ను, అలాగే జనవరి 25న జారీ చేసిన యు పి హెచ్ సి నోటిఫికేషన్ లను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రద్దు చేయడం జరిగినదని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు..

**-ఎస్ఐ అశోక్..**



రుద్రంగి ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్,టెన్త్,డిగ్రీ వార్షిక పరీక్షలు మొదలు అవుతున్న నేపద్యంలో,విద్యార్థులకు ఇబ్బంది కల్గించే విధంగా మైక్ లలో శబ్దాలు చేస్తే డెజె లు పెట్టి శబ్ద కాలుష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని రుద్రంగి ఎస్సై అశోక్ అన్నారు..ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పత్రిక ప్రకటన విడుదల చేసారు.. వారు మాట్లాడుతూ విద్యార్థులు రాత్రి, పగలు చదువులో నిమగ్నం అయి ఉంటారని, అన్ని మతాల సంబంధించిన ప్రార్ధన మందిరాలలో మైక్ లలో శబ్దాలు పెడితే పిల్లల చదువుకు ఆటంకం కలిగే అవకాశం ఉంటుందన్నారు. పరీక్షలు ముగిసే వరకు లౌడ్ స్పీకర్లు లో శబ్దాలు చెయ్యకూడదని, ఎవరైనా శబ్దకాలుష్యం చేసి విద్యార్థులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడుతుందన్నారు.అలాగే 144 సెక్షన్ అమలు లో ఉంటుందని,పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి లో అనవసరంగా ఎవరు ఉండకూడదని అన్నారు. పరీక్ష సెంటర్ కు దగ్గరలో జిరాక్స్ సెంటర్ లు తెరువరాదని. విద్యార్థులు సకాలంలో పరీక్ష సెంటర్ కు చేరుకోవాలనీ అన్నారు..

## మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలు అమలుపట్ల మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు



హుజురాబాద్ / ప్రజాజ్యోతి : హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ మహిళలు నాయకులు కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా 500 లకే గ్యాస్ మరియు గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్న సందర్భంగా హర్షం. అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యాస్ బండలకు పూల దండలు వేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మహిళలు మాట్లాడుతూ ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తామని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఇప్పటి వరకు నాలుగు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అదేవిధంగా మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా మిగతా పథకాలు కూడా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ మహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత మండల అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుశీల సొల్లు సునిత మల్లీశ్వరి కడారి తిరుమల లక్ష్మి రాధ కరీమా మంజులతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్ కుమార్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొల్లు బాబు యస్సి సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు యండి అఫ్సర్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు యస్సి సెల్ జిల్లా మాజీ కార్యదర్శి ఏర్ర రమేష్ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్ సమ్మెట సంపత్ కుడికాల శ్రీనివాస్ యండి ఖాలిద్ హుస్సేన్ ఏంఎ అలీం నడిగోటి మిడిదొడ్డి అమర్ తిరుపతి రమేష్ ఉప్ప శ్రీనివాస్ యండి తౌసిప్ గంట కిరణ్ రెడ్డి కుమార్ అన్న మోరె తిరుపతి యండి ఆశు యండి రియాజ్ యండి సాదిక్, చిక్షపతి విల్సన్ రాజమౌళి ఏర్రబొజ్జు నారాయణ నర్సింగ్ కడారి వంశీ తదితరులు పాల్గొన్నడం జరిగింది

## ఆర్టీఏ ఏజెంట్ల వాట్సాప్ గ్రూపులో చాటింగ్ చర్చ. మా దృష్టికి రాలేదు

సిరిసిల్ల టౌన్: ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ కార్యాలయం పై సోషల్ మీడియాలో ఆర్టీఏ ఏజెంట్ల వాట్సాప్ గ్రూప్ లో చాటింగ్ చర్చ అనే అంశం జిల్లా రవాణా శాఖకు ఎలాంటి సంబంధం లేదని జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సిద్దిపేట జిల్లా నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ పై ఈ మధ్యకాలంలోనే వచ్చానని రవాణా శాఖ కార్యాలయంలో పని వేళలో ఎవరెవరో వచ్చి నన్ను కలవడం జరుగుతుందని, అంత మాత్రాన వారికి నాకు యేదో సంబంధం ఉంది అనుకోవడం, పొరపాటేనని అన్నారు.